# శివలింగ ప్రతిష్ట పూజలో తలసాని



వివరాలు 4లో..

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
సోమవారం 3, నవంబర్ 2025
www.prajajyothinews.com



# దమ్ముంటే రండి ...
# చర్చకు సిద్ధం

## - భూముల వివాదంపై ఎమ్మెల్యే గాంధీ సంచలన సవాల్

శేరిలింగంపల్లి, నవంబర్ 02 (ప్రజాజ్యోతి): ప్రభుత్వ భూముల కబ్జాలపై హైడ్రా చేపడుతున్న కూల్చివేతలను తాను స్వాగతిస్తున్నానని, అయితే ప్రైవేటు భూములపై దాడులు,రాళ్లు కొట్టడం ఎంతవరకు సమంజసమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ బీఆర్ఎస్ శాసనసభ్యులను,మాజీ స్పీకర్‌ను,మాజీ మంత్రిని నిలదీశారు. తన భూముల వ్యవహారంపై వస్తున్న ఆరోపణలకు వివరణ ఇస్తూనే,ప్రత్యర్థులపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 11 ఎకరాలు వాస్తవం: 1991 నుంచే మా సొంతంతనపై కొందరు ఎమ్మెల్యేలు చేస్తున్న ఆరోపణల్లోని ముఖ్య అంశమైన 11 ఎకరాల కొనుగోలుపై గాంధీ స్పష్టత ఇచ్చారు. "నేను రాజకీయాల్లోకి వచ్చాక ఎటువంటి భూములు కొనలేదు. ఆ 11 ఎకరాలు కొన్న మాట వాస్తవమే, కానీ అది నేను ఒక్కడినే కొన్నది కాదు. మేము తొమ్మిది మంది కుటుంబ సభ్యులు, మాజీ కార్పొరేటర్ శోభనాద్రి, నిజామాబాద్ సభ్యులు కలిసి అరకరం, అరకరం చొప్పున 1991లోనే కొనుగోలు చేశాం" అని వివరించారు.

4లో..

# కుల్కచర్లలో దారుణం..

## భార్య, కూతురు, వదిన సహా ముగ్గురిని చంపి ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి



పరిగి, నవంబర్ 02 (ప్రజాజ్యోతి) :వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలో మూడు హత్యలతో విషాదం నెలకొన్నది. కుల్కచర్లలో కుటుంబ కలహాల కారణంగా ఆదివారం ఉదయం వేపురి యాదయ్య అనే వ్యక్తి తన భార్య అలివేలు (31), ఇద్దరు కూతుర్లు అపర్ణ (13), శ్రావణి (10), వదిన హనుమమ్మ (40) మీద కత్తితో దాడి చేసి అనంతరం తానూ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ దాడిలో పెద్ద కూతురు అపర్ణ తప్పించుకోగా మిగతా ముగ్గురు మరణించారు. ఈ దాడి నుండి తప్పించుకున్న పెద్ద కూతురు అపర్ణ తెలిపిన వివరాల ప్రకారం భార్య భర్తలు నిత్యం గొడవ పడేవారని రాత్రి కూడా గొడవ పడ్డారని, వారి వదిన అయిన హన్మమ్మ ను

5లో..

# వరద బీభత్సంతో నదులను తలపిస్తున్న రోడ్లు..

## -లబోదిబోమంటున్న ప్రజలు..

3లో..



# తాండూరు శ్రీ చైతన్య పాఠశాలలో వేలపాల లేని తరగతులు

-ర్యాంకుల కోసం విద్యార్థులపై ఒత్తిడి పెంచుతున్న యాజమాన్యం

-విద్యార్థి సంఘాల మండిపాటు

6లో..



# సంక్షేమమే ధ్యేయంగా.. అభివృద్ధే లక్ష్యంగా సాగుతున్న ప్రజాపాలనను ఆశీర్వదించండి

**-జూబ్లీహిల్స్ ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందించగల నాయకుడు నవీన్ యాదవ్ మాత్రమే**

**- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**



**కూకట్ పల్లి, నవంబర్ 02 (ప్రజా జ్యోతి) :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి కోసం కాంగ్రెస్‌ను గెలిపించాలని, నవీన్ యాదవ్‌కు ఒక అవకాశం ఇచ్చి మీ విలువైన ఓటుతో ఆదరించాలని ఓటర్లను కోరుతు ఎర్రగడ్డ డివిజన్ కళ్యాణ్ నగర్ పరిధిలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెడ్ కార్పొరేటర్ మోసిన్, మాజీ కార్పొరేటర్ కంజర్ల సదాశివ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజ్ కుమార్ గౌడ్, రూపేష్, మొహమ్మద్ సర్దర్, ఐలయ్య యాదవ్, శ్రీనివాస్ గౌడ, కళ్యాణ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహారావు, బివిఆర్ చౌదరి, రత్నకుమారి, రాజేశ్వరీ, లక్ష్మీ, రాజ్ కుమార్ గౌడ్, జై సూర్య, కమిటీ సభ్యులు పాల్గొని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదలు, రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగ పక్షాన ఉంటుంది. రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, సన్నవడ్లకు 500 రూపాయలు బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, 10 లక్షల ఆరోగ్యశ్రీ పథకం, మహిళా సోదరిమనులకు ఉచిత బస్సు, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, ఉచిత సన్నబియ్యం, 200 యూనిట్స్ ఉచిత కరంట్, 500 రూపాయలకె ఉచిత గ్యాస్ నిరుద్యోగులకు 80000 ఉద్యోగాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి రేవంతరెడ్డి నాయకత్వంలో ప్రజా పాలనలో భాగంగా పేద ప్రజలకు ఇంటింటికి అందుతున్నాయి. రాష్ట్రంలో సమగ్ర అభివృద్ధి జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ ద్వారానే అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహా యాదవ్, మస్తాన్ రెడ్డి, రాము గౌడ్, అరుణ్ గౌడ్, ఎం.రాము, శేఖర్ గజానంద్, కనకయ్య, శివ జెల్ల, మహేష్ ముదిరాజ్, రమాదేవి, గుండ జ్యోతి, భారతమ్మ, లావణ్య, అనిత, కృష్ణవేణి, అహ్మద్, పల్లపు వేణు, చందు, యాదగిరి, సతీష్ రెడ్డి, రవి ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, మైనారిటీ నేతలు, యువజన కాంగ్రెస్ సభ్యులు భారీగా పాల్గొన్నారు.



# భారతదేశ ఐక్యతకు ప్రతి ఒక్కరు తనవంతు కృషి చేయాలి

**- 3కే రన్ ప్రారంభించిన బాలానగర్ ఎస్ఐ సరిత రెడ్డి..**



**బాలానగర్, నవంబర్ 02 (ప్రజా జ్యోతి) :** దేశ ఐక్యతకు ప్రతిఒక్కరూ తన వంతు కృషి చేయాలని బాలానగర్ ఎస్ఐ సరిత రెడ్డి అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం స్వామీ వివేకానంద యూత్ ఆధ్వర్యంలో 'రన్ ఫర్ నేషన్' స్ఫూర్తితో 3కే రన్ ను జండా ఊపి ప్రారంభించారు. బాలానగర్ డివిజన్ పరధిలోని ఐడిపిఎల్ డిమార్ట్ వద్ద ప్రారంభమైన ర్యాలీ గూడెన్మెట్ క్రాస్ రోడ్స్ మీదుగా కుత్బుల్లాపూర్ క్రాస్ రోడ్ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా ఎస్ఐ సరిత రెడ్డి మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రతకు సర్దార్‌వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని, ఆయన ఆలోచనలు, విలువలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్, స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు లక్ష్మీనాథ్, కిషర్ బాబు, శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




# జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో నవీన్ యాదవ్ గెలుపు ఖాయం



**-మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్**

**శామీర్ పేట్, నవంబర్ 02, (ప్రజాజ్యోతి)** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతుంది. ఆదివారం మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు రహమత్ నగర్ డివిజన్ లో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేయని అభివృద్ధిని, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపిస్తే, అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. పేద ప్రజలకు ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంటు, గ్యాస్ సిలిండర్ అమలు చేస్తుందన్నారు. గత ప్రభుత్వం ఏ ఒక్కరికి ఇల్లు ఇవ్వలేదని, కనీసం రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మూడుచింతల పల్లి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రచారాన్ని నిర్వహించారు. నవీన్ యాదవ్ గెలుపు ప్రజలలో ఖాయం అయిందని తెలిపారు. నవంబ ర్ 11న హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఏఎంసీ మేడ్చల్ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, గుర్రం బసవ రెడ్డి ప్రభాకర్ రెడ్డి,వీరేశం,వెంకటగిరి, ప్రసాద్, నవీన్, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదింటికి ప్రోత్సాహం అందజేస్తున్న ఉప్పల ట్రస్ట్



**తలకొండపల్లి నవంబర్02 (ప్రజాజ్యోతి):** నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడమే ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యమని ట్రస్ట్ చైర్మన్ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వేంకటేశ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన మరల ఎల్లయ్య ఇంటి ఫినిషింగ్ కోసం ఆర్థిక స్థోమత లేక ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యుల సహకారంతో ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వేంకటేశ్‌కు సభ్యులు వివరించారు. వెంటనే ఆయన స్పందించి ట్రస్ట్ ద్వారా సిమెంటును ఆదివారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో.. తలకొండపల్లి మాజీ సర్పంచ్ లలితజోతయ్య,మాజీ మండల కో ఆప్షన్ ఇమ్రాన్,సింగల్ విండో డైరెక్టర్లు యాదయ్య,శేఖర్ యాదవ్,వార్డు సభ్యులు ఈశ్వర్,దశరథం,రవి,వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా స్వాతి కిచెన్ ప్రారంభం: ఏసీపి నవీన్ రెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** బి.యన్.రెడ్డి పరిధిలోని జెడ్పి రోడ్ నూతనంగా ఏర్పాటు చేసిన స్వాతి కిచన్ నేడు ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. అందరికీ రుచికం మైన వంటకాలను అందించాలని లక్ష్యంతో ఈ రెస్టారెంట్ ను ప్రారంభించామని నిర్వాహకులు సంతోష్ రెడ్డి మాట్లాడుతూ..స్వాతి కిచెన్ లో వెజ్ నాన్ వెజ్ బిర్యానీ మిల్స్ టిఫిన్స్ స్నాక్స్ లభించునని అన్నారు మరియు కస్టమర్లకు అన్ని రకాల వంటకాలు అందుబాటులో ఉంటాయని అన్నారు. నాణ్యతతో కూడిన సుచి శుభ్రతతో కూడిన వంటకాలే మా ప్రధాన లక్ష్యమని అన్నారు.

## 5వ తారీకున జరిగే కార్తీక మహోత్సవాలకు ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారికి ఆహ్వానం

**- ఈవో లావణ్య**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** ఎల్బీనగర్ నియోజక వర్గంలోని ప్రసిద్ధ ఆధ్యాత్మిక కేంద్రం కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయంలో ఈ నెల 5న జరగనున్న కార్తీక పౌర్ణమి ఉత్సవాలకు హాజరుకావాలని ఎల్బి నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారిని ఆలయ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి ఈవో లావణ్య ఆహ్వానించారు. ఈ సందర్భంగా కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానం మాజీ ధర్మకర్త మధుసాగర్, చైతన్యపురి డివిజన్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలు చేపడతాం

**- కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిది** బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఆంధ్ర కేసరి నగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి కార్యాలయంలో కలిసి కాలనీలో అభివృద్ధి మరియు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రవిశంకర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, ట్రెజరర్ నరసింహ, ఉపాధ్యక్షులు సత్య మ వార్తి, సుధాకర్ యాదవ్, జాయింట్ సెక్రటరీలు వాసుదేవరావు, నీలకంతేశ్వ రరావు, కార్యవర్గ సభ్యులు కృష్ణ, అశోక్, లక్ష్మణరావు, రామచంద్రుడు, స్వతంత్రరావు, సుశీలా దేవి, రాజ్ భరత్, రామశర్మ, స్వర్ణ హారతి, ఆడిటర్ శ్రీనివాస్ రెడ్డి మరియు తదితరులు ఉన్నారు.

# ఈనెల 9న వంజరి కులస్తుల వనభోజనాలు

## రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షుడు సన్నీ కుమార్



**మేడ్చల్, నవంబర్ 2 (ప్రజా జ్యోతి):** మేడ్చల్ పట్టణంలోని సాయిబాబా దేవాలయంలో వంజరి కులస్తుల సమావేశం ఆదివారం నిర్వహించడం జరిగిందని రాష్ట్ర వంజరి సంఘం యువజన విభాగం ఉపాధ్యక్షులు సన్నీ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సన్నీ కుమార్ మాట్లాడుతూ.. త్వరలో మేడ్చల్ పట్టణంలో కార్తీక వనభోజనాలు మేడ్చల్ రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో ఈనెల 9వ తేదీన నిర్వహించ తలపెట్టినట్టు తెలిపారు. ఈ పూజా కార్యక్రమానికి వంజరి కులస్తులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించడమే కాకుండా, వనభోజనాలను సైతం విజయవంతం చేయాలని కోరారు. అలాగే మేడ్చల్ వంజరి సంఘం అభివృద్ధి కొరకు రాబోయే కాలంలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకువచ్చి రాష్ట్రంలోని వంజరి సంఘానికి ప్రత్యేక గుర్తింపు వచ్చేలా ప్రయత్నాలు ముమ్మరం చేస్తామని ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో మేడ్చల్ వంజరి సంఘం కులస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## క్షీరాబ్ధి ద్వాదశి సందర్భంగా వేదాంత వర్ధిని కళాశాలలో ఆధ్యాత్మిక వేడుకలు వైభవంగా.



**బోయిన్‌పల్లి, నవంబర్ 2 (ప్రజా జ్యోతి):**కార్తీక మాసం క్షీరాబ్ధి ద్వాదశి పురస్కరించుకుని ఓల్డ్ ఎయిర్‌పోర్ట్ రోడ్‌లోని శ్రీ వెంకటేశ్వర వేదాంత వర్ధిని సంస్కృత కళాశాలలో ఆదివారం ఆధ్యాత్మిక భక్తి శ్రద్ధలతో వివిధ పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి పూజ, రుద్రాభిషేకం, సుదర్శన హెూమం, తులసీ–దామోదర కళ్యాణం, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతంలు భక్తి భావంతో నిర్వహించబడ్డాయి. కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సేన అధ్యక్షుడు, టిటిడి హిమాయత్ నగర్ అధ్యక్షుడు శంకర్ గౌడ్, కళాశాల ప్రిన్సిపాల్ బానోతు సురేందర్, పవన్, బోధన సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ప్రచారంలో బిజీ బిజీగా బీజేపీ నాయకులు.

### బోరబండలో ఇంటింటి ప్రచారం బూత్ కమిటీలతో సమావేశం



**బోయిన్ పల్లి, నవంబర్ 2 (ప్రజా జ్యోతి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం లో భాగంగా ఆదివారం బోరబండ ప్రాంతంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు బూత్ వారీగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం బూత్ కమిటీ అధ్యక్షులు, సభ్యులతో సమావేశం నిర్వహించి ప్రచార వ్యూహంపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాష్ట్ర నాయకులు మాధవరం కాంతారావు, శ్రీకర్‌రావు, పద్మయ్య, ఏనుగుల తిరుపతి, సత్యమూర్తి, కృష్ణమోహన్, రాజు, యశ్వంత్ తదితర స్థానిక నాయకులు, బూత్ కమిటీ అధ్యక్షులు, సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరద బీభత్సంతో నదులను తలపిస్తున్న రోడ్లు..

## -లబోదిబోమంటున్న ప్రజలు..





**జవహర్ నగర్, నవంబర్ 2 (ప్రజాజ్యోతి)** మేడ్చల్ జిల్లా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని న్యూ దేవేందర్ నగర్, జయశంకర్ కాలనీ, కేసీఆర్ నగర్ కాలనీలలో వరద బీభత్సంతో స్థానిక ప్రజలు పడుతున్న సమస్యలను పరిశీలించిన బిజెపి నాయకులు. ఈ సందర్భంగా జవహర్ నగర్ తూర్పు శాఖ బీజేపీ అధ్యక్షులు కర్లపూడి జోగారావు మీడియాతో మాట్లాడుతూ గత మూడు నాలుగు నెలలుగా కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్లన్నీ నదులను తలపిస్తున్నాయన్నారు. వరద బీభత్సానికి కెసిఆర్ నగర్, న్యూ దేవేందర్ నగర్, జయశంకర్ కాలనీ లలోని రోడ్లన్నీ పూర్తిగా ధ్వంసమయ్యాయని,ఇంత జరుగుతున్న మున్సిపల్ అధికారులు, నాయకులు ఇటువైపు కన్నెత్తైనా చూడకపోవడం ఎంతో బాధాకరం అన్నారు. ఈ వరద నీటిలో మురికి నీరు కూడా కలవడంతో పారిశుద్ధ్యం లోపించి మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ లాంటి ప్రాణాంతక వ్యాధులు, చర్మ రోగాలు, హృదయ రోగాలతో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన కుర్చీలకే పరిమితమైన అధికారులు, నాయకులు కళ్ళు తెరిచి ఇక్కడి సమస్యలను పరిష్కరించకపోతే ప్రజా పాలనపై భవిష్యత్తు లో పోరు బాట తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ యాదగిరి, సీనియర్ నాయకులు గిరి కత్తుల, వెంకన్న , జర్నలిస్ట్ శంకరాచారి, కాలనీ అధ్యక్షులు పవన్, బాలు నాయక్, శ్రీధర్, మహేందర్, వంశీ తో పాటు కాలనీవాసులు ప్రజలు పాల్గొన్నారు.

# క్రిస్టియన్ శ్మశానవాటికలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే తలసాని



**సికింద్రాబాద్, నవంబర్ 2 (ప్రజా జ్యోతి):**మరణం భౌతికంగా మనల్ని మన ప్రియమైన వారిని దూరం చేసినప్పటికీ, వారి జ్ఞాపకాలు, ప్రేమ మాత్రం ఎప్పటికీ శాశ్వతమని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఆదివారం ఆత్మల దినోత్సవం (ఆల్ సోల్స్ డే) సందర్భంగా బన్సీలాల్ పేట డివిజన్‌లోని బోయగూడ క్రిస్టియన్ శ్మశానవాటికలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే తలసాని పాల్గొన్నారు. ప్రార్థనల అనంతరం పాదర్ ఆయనకు ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రార్థనల కోసం గ్రేవ్‌యార్డ్‌కు వచ్చిన భక్తులకు తన వ్యక్తిగత నిధులతో బిస్కెట్లు, నీటి సీసాలు, జ్యూస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కుర్మ హేమలత, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, మాజీ ఎమ్మెల్సీ స్టీఫెన్ సన్, పాదర్ ఆరోగ్యం, కమిటీ సభ్యులు జయరాజ్, జ్యూట్ పాల్, నాయకులు మహేందర్ గౌడ్, అంబులెన్స్ సురేష్, కొత్తూరు వెంకట్, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పదవీ విరమణ ఉద్యోగానికే ప్రజా సేవకు కాదు

## హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్

**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్02(ప్రజాజ్యోతి)** పోలీస్ పదవీ విరమణ అనేది పోలీసు ఉద్యోగానికి మాత్రమేనని ప్రజా సేవకు కాదని హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ అన్నారు. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న రాజేష్ రిటైర్(పదవీ విరమణ)పొందడం జరిగింది. ఈ సందర్భంగా హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ఆధ్వర్యంలో ఎస్సై రాజేష్ కు వినూత్న రీతిలో ఘనంగా వీడ్కోలు పలకడం జరిగింది. ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ తన సిబ్బందితో కలసి ఎస్సై రాజేష్ దంపతులకు తలపై పువ్వుల వర్షం కురిపిస్తూ బాధాతప్త హృదయాలతో వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ మాట్లాడుతూ పోలీసుల ఉద్యోగానికి మాత్రమే పదవీ విరమణ ఉంటుందని ప్రజా సేవకు కాదన్నారు. పోలీసు ఉద్యోగిగా విధులు నిర్వర్తించిన ప్రతి వ్యక్తి పదవీ విరమణ అనంతరం కూడా ఏదో ఒక రూపంలో ప్రజాసేవలో పాల్గొంటారన్నారు. ఎస్సై రాజేష్ పదవీ విరమణ పొందడం బాధాకరమైన విషయమే అయినప్పటికీ ప్రతి ఉద్యోగికి ఏదో ఒక రోజు పదవీ విరమణ తప్పదన్నారు. ఎస్సై రాజేష్ పోలీస్ స్టేషన్ సిబ్బంది అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ అందరి మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. స్టేషన్ సిబ్బంది ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఎస్సైలు వెంకట్ రెడ్డి,లక్ష్మీనారాయణ,పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# న్యూ వాసవి నగర్ సెక్టార్ ఏ కాలనీ సభ్యుల సమావేశం



**కంటోన్మెంట్ /సికింద్రాబాద్, నవంబర్ 2 (ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలోని 5వ వార్డు న్యూ వాసవి నగర్ సెక్టార్ ఏ కాలనీలో కాలనీ సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు నర్మద గారు అభినందనలు తెలుపుతూ, కాలనీ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ తోడ్పాటుగా ఉంటానని హామీ ఇచ్చారు. కాలనీ వాసులు తమ సమస్యలను నర్మద కి వివరిస్తూ ముఖ్యంగా కాలుష్య నీరు, డ్రైనేజీ సమస్యలు, ఇతర మౌలిక సదుపాయాల పై దృష్టి సారించమని కోరారు. తదుపరి కార్యక్రమానికి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ విచ్చేయగా, కాలనీ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఎంపీ ఈటల రాజేందర్ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ, "కాలనీలో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించే చర్యలు తీసుకుంటాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక కార్యకర్త తేలుకుంట సతీష్ గుప్తా, కాలనీ అధ్యక్షుడు వినయ్, కార్యదర్శి వేణు, కోశాధికారి శివ, పాత మహేష్, దాచేపల్లి వెంకటకృష్ణ, బచ్చు అమర్నాథ్, గోపిశెట్టి గౌరీశంకర్, బాశెట్టి లక్ష్మీనారాయణ, గౌరిశెట్టి వినోద్, రాచమల్ల అజయ్, పారేపల్లి లక్ష్మణరావు తదితర కాలనీ వాసులు పాల్గొన్నారు.

# స్వామి శరణం అయ్యప్ప శరణం

### - కొనసాగుతున్న అయ్యప్ప స్వాముల మహాపాదయాత్ర

**చేవెళ్ల నవంబర్ 02(ప్రజా జ్యోతి):** చేవెళ్ల పలుగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నుంచి శబరిమలై అయ్యప్ప సన్నిధికి శ్రీనివాసులు గురుస్వామి ఆధ్వర్యంలో చేపట్టిన అయ్యప్ప స్వాములు మహా పాదయాత్ర ఆదివారం తిరువన్నమలై జిల్లా తమిళనాడు రాష్ట్రంలో కన్నా మంగళం మండల కేంద్రానికి చేరుకున్నారు. అయ్యప్ప స్వాముల పాదయాత్రలో భాగంగా పలుగుట్ట గ్రామానికి చెందిన బుయ్యని నర్సింలు గౌడ్ అయ్యప్ప స్వాములకు భిక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ.. కార్తిక మాసంలో అన్నదానం చేయడం ఎంతో శుభప్రదం అని అన్నదానం ఎక్కడ చేస్తారు అక్కడ భగవంతుని కొలువుదీరి ఉంటాడని విశ్వాసం వ్యక్తం చేశారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వారు కోరారు. అన్నదాన ప్రభు నర్సింలు గౌడ్ గారికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



# ఉచిత కంటి వైద్య శిబిర నిర్వహణ అభినందనీయం

### మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్
### కంటి వైద్య శిబిరానికి అపూర్వ స్పందన హర్షణీయం
### ఆది జాంబవ యూత్, నైరా హాస్పిటల్ ఆధ్వర్యంలో శిబిరం




**యాచారం, నవంబర్ 02 (ప్రజాజ్యోతి):** గ్రామీణ ప్రాంతాలను ఎంచుకొని ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహించడం హర్షనీయమని మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్, పార్టీ సీనియర్ నాయకులు సత్తు శశాంక్ రెడ్డి అన్నారు. పెత్తుల్లలో ఆదివారం ఆది జాంబవ యువజన సంఘం ఆధ్వర్యంలో నైరా హాస్పిటల్ యాజమాన్యం దేవదాసు, పురుషోత్తం సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వారంతా శిబిరంలో వైద్యులచే పరీక్షలు చేయించుకున్నారు. పరీక్షల నిర్ధారణ మేరకు కంటి సమస్యలు ఉన్నవారికి ఉచిత మందులు పంపిణీ చేశారు. శిబిరానికి అపూర్వ స్పందన లభించిందని నిర్వాహకులు చెప్పారు. అనంతరం కోడూరి రమేష్, శశాంక్ రెడ్డి మాట్లాడారు. నిరుపేదల ఆరోగ్య భద్రత కోసం గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో ఆసుపత్రి యాజమాన్యం మరిన్ని కంటి వైద్య శిబిరాలను నిర్వహించి నిరుపేదలను ఆదుకోవాలని అన్నారు. యువత ప్రధానంగా చెడు మార్గంలో వెళ్లకుండా మంచి మార్గంలో వెళ్లాలన్నారు. యువత ఆది జాంబవ యువజన సంఘాన్ని ఆదర్శంగా తీసుకొని గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని చెప్పారు. ఏ కార్యక్రమం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సహాయ సహకారాలు ఉంటాయని చెప్పారు. యూత్ అధ్యక్ష కార్యదర్శులు బోడ మహేందర్, బోడ నర్సింహా, ఎన్ఎస్యుఐ నాయకులు బోడ విజయ్, బోడ ధర్మాతేజ యువజన సంఘ%శీ% నాయకులు బోడ సంజీవ, బోడ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించండి

### జూబ్లీహిల్స్ ఓటర్లకు గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కర్ చారి పిలుపు

**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 02(ప్రజాజ్యోతి)** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల బరిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీలో ఉన్న నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలనిగడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్. భాస్కరాచారి జూబ్లీహిల్స్ ఓటర్లకు పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, రోడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డిల సూచనల మేరకు ఆయన జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని రెహమత్ నగర్ డివిజన్ పరిధిలోని 183వ బూత్ లో నవీన్ యాదవ్ కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.



# కార్పొరేటర్ సామల హేమను కలిసిన బిల్డర్ అసోసియేషన్ సభ్యులు



**సికింద్రాబాద్, నవంబర్ 2 (ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ బిల్డర్ అసోసియేషన్ సభ్యులు కార్పొరేటర్ సామల హేమ ని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సభ్యులను హేమ అభినందించారు. బిల్డర్ల సమస్యలను ఆమె దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి తగిన ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లడానికి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో బౌద్ధనగర్ కార్పొరేటర్ కంది శైలజ, నాయకులు కరాటే రాజు, బిల్డర్ అసోసియేషన్ సభ్యులు నోముల ప్రకాశ్, శ్యామ్, రాజేష్, యాదగిరి, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

# శివలింగ ప్రతిష్ట పూజలో తలసాని



**సికింద్రాబాద్, నవంబర్ 2 (ప్రజా జ్యోతి):** కార్తీక మాసం మహా శివుడికి అత్యంత ప్రీతిపాత్రమైన మాసమని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం బన్సీలాల్ పేట డివిజన్‌లోని బోయగూడ ఉప్పలమ్మ దేవాలయం ప్రాంగణంలో నిర్వహించిన శివలింగ ప్రతిష్ట పూజల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని మాట్లాడుతూ, కార్తీక మాసంలో శివారాధన చేయడం ద్వారా ఆధ్యాత్మిక శాంతి లభిస్తుందని పేర్కొన్నారు. పూజల అనంతరం ఆలయ నిర్వాహకులు ఆయనకు సన్మానం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు ప్రేమ్, కొత్తూరు వెంకట్, నెరేళ్ల రవి, శాంతి కుమార్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న టి ఆర్ పి పార్టీ లో అడ్డగుట్ట నాయకులు భారీ చేరికలు





**సికింద్రాబాద్, నవంబర్ 2 (ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన అడ్డగుట్ట మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టిఆర్పీ)లో చేరారు. ఈ చేరికల కార్యక్రమం పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, రాష్ట్ర కార్యదర్శి హైదరాబాద్ ఇన్‌చార్జి భావన రఘు సమక్షంలో జరిగింది. తీన్మార్ మల్లన్న కొత్తగా పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి హృదయపూర్వక స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ, "పార్టీ సంస్థాగత నిర్మాణంలో ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలి. నిబద్ధత, అంకితభావంతో పనిచేసి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మహేష్‌గౌడ్, ఏ. శ్రీనివాస్, మురళి, కిట్టు, సాయి కిరణ్, మధు, శ్రీనివాస్, వినోద్, కీర్తి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ తెలంగాణ లో బీసీలంతా ఏకమై రాబోయే రోజుల్లో టి ఆర్ పి పార్టీ ప్రభుత్వం ఏర్పడుతుందని మహేష్‌గౌడు అన్నారు.

# ప్రభుత్వ భూమిని రక్షించాలి

**-అధికారులే మద్దతిస్తే ఎలా!**

**-ఎవాక్యూ స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి**

**-సిపిఎం ప్రజాసంఘాల డిమాండ్**



**తాండూరు నవంబర్ 2 ప్రజా జ్యోతి :–** తాంద్రు పట్టణంలోని కోట్ల విలువైన స్థలాన్ని కొందరు వ్యక్తులు కబ్జా చేసుకున్న అధికారులు పట్టించుకోరా అంటూ సిపిఎం ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆదివారం రోజు తాండూరు పట్టణంలో సిపిఎం,కెవిపిఎస్, తెలంగాణ మైనార్టీ హక్కుల పోరాట సమితి, ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాస్,కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య, తెలంగాణ మైనార్టీ హక్కుల పోరాట సమితి కౌంటర్ ఇన్చార్జి సాధిక్,ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కే చంద్రయ్య లు మాట్లాడుతూ తాండూరు పట్టణం వినాయక చౌక్ లో గల ఎవాక్యూ (ప్రాపర్టీ ) స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాల్సింది పోయి ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ప్రశ్నించారు. ఆ స్థలాన్ని కబ్జా చేసేందుకు కొందరు వ్యక్తులు అక్రమంగ తప్పుడు పత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్ చేసుకున్నారని విమర్శించారు. ఇట్టి విషయాన్నీ సబ్ రిజిస్టర్,హౌస్ నంబర్ అలార్ట్ చేసిన అధికారులు, అసెస్మెంట్ చేసిన ఆర్డిఓ, తాండూరు మున్సిపల్ అధికారుల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భూకబ్జాలను ప్రోత్సహించి అక్రమ పద్ధతిలో రిజిస్ట్రేషన్ చేసిన అప్పటి తాండూర్ ఆర్డిఓ (ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ ), సబ్ రిజిస్టర్,తహసీల్దార్ లపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అధికార పార్టీ అండ దండాలతోనే భూ కబ్జాదారులు రెచ్చిపోయి కోట్ల విలువ చేసిన ప్రభుత్వం భూములను అక్రమ పద్ధతిలో సొంతం చేసుకునే పనిలో పడ్డారని గుర్తు చేశారు. ఇట్టి విషయాన్నీ హైడ్రా కమిషన్, జిల్లా కలెక్టర్, మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. అలాగే ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకు పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. పేదలకు ఇండ్ల స్థలాలకు భూములు కేటాయించమంటే పేదలు ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకుంటే అక్రమ కేసులు పెట్టిన అధికారులు ఇప్పుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం,కేవీపీస్ నాయకులు నెత్తి. నర్సింలు,పల్లె శ్రీనివాస్ కృష్ణ ఎల్లప్ప,తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు శ్రీ చైతన్య పాఠశాలలో వేలపాల లేని తరగతులు

**-ర్యాంకుల కోసం విద్యార్థులపై ఒత్తిడి పెంచుతున్న యాజమాన్యం**

**-విద్యార్థి సంఘాల మండిపాటు**




**తాండూరు నవంబర్ 2 ప్రజా జ్యోతి :–** తాండూరు పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల రెండో బ్రాంచిలో వేలపల లేని తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులపై భారం పెంచుత న్నారని విద్యార్థి సంఘాల నాయకులు మండిపడ్డారు. ఆదివారం సెలవు దినం అయి నప్పటికీ రహస్యంగా తరగతులు ఎందుకు నిర్వహిస్తున్నారని ప్రశ్నించిన శ్రీ చైతన్య పాఠశాల నుండి ఎలాంటి స్పందన రాలేదని చెప్పారు. విద్యార్థులకు విరామము లేని తరగతులు నిర్వహిస్తే మానసిక రోదనకు గురవుతారని గుర్తు చేశారు. కేవలం ర్యాంకులు సాధించడం కోసం విద్యార్థులపై భారం పెంచుతూ సమయం సందర్భం లేకుండా విద్యాశాఖ నియ మాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాగే కొనసాగితే విద్యాశాఖ ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

# కుల్కచర్లలో దారుణం..

**భార్య, కూతురు, వదిన సహా ముగ్గురిని చంపి ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి**









**పరిగి, నవంబర్ 02 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలో మూడు హత్యలతో విషాదం నెలకొన్నది. కుల్కచర్లలో కుటుంబ కలహాల కారణంగా ఆదివారం ఉదయం వేపురి యాదయ్య అనే వ్యక్తి తన భార్య అలివేలు (31), ఇద్దరు కూతుర్లు అపర్ణ (13), శ్రావణి (10), వదిన హనుమమ్మ (40) మీద కత్తితో దాడి చేసి అనంతరం తానూ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ దాడిలో పెద్ద కూతురు అపర్ణ తప్పించుకోగా మిగతా ముగ్గురు మరణించారు. ఈ దాడి నుండి తప్పించుకున్న పెద్ద కూతురు అపర్ణ తెలిపిన వివరాల ప్రకారం భార్య భర్తలు నిత్యం గొడవ పడేవారని రాత్రి కూడా గొడవ పడ్డారని, వారి వదిన అయిన హన్మమ్మ ను సర్ది చెప్పేందుకు భార్య అలవేలు ఊరి నుండి పిలిచిందని అపర్ణ తెలిపింది. రాత్రి అందరూ పడుకున్నాక తెల్లవారు జామున మొదట యాదయ్య వదిన హన్మమ్మ పై కొడవలితో దాడి చేస్తుండగా భార్య అలవేలు అడ్డు పడడంతో ఆమె పై కూడా దాడి చేసి ఇద్దరిని హత్య చేశాడని తెలిపింది. ఆ తర్వాత మానవత్వం గుర్తుకొచ్చిన యాదయ్య తన సొంత పిల్లలపై ప్రేమ నటించినట్టు తెలుస్తోంది. అందరూ చనిపోయక మీరు ఎలా బతుకుతారు అని మొదట చిన్న కూతురు శ్రావణి పై దాడి చేసి హత్య చేశాడని, అనంతరం తనపై దాడి చేసేందుకు ప్రయత్నిస్తుండగా తలుపు గడియ తీసి బయటకు పారిపోయి పక్కింటి వారికి హత్యల విషయం చెప్పానని అపర్ణ తెలిపింది. అపర్ణ స్థానికుల సహాయంతో పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారని, చికిత్స కోసం అపర్ణ పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారని తెలిపింది.



# ఎన్కతలలో రుద్ర మైసమ్మ తల్లిని కూల్చివేస్తే ఇక ఉద్యమమే

**- మైసమ్మ ఆలయాన్ని రక్షించుకుందాం**

**- ఇండస్ట్రియల్ పార్క్ కోసం ప్రభుత్వం రైతుల భూములను స్వాధీనం**

**- ఎన్కతల గ్రామ రైతులను నమ్మించి మోసం చేసిన అధికారులు**

**బజరంగ్దళ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివరాం**



**మోమిన్ పెట్ నవంబర్ 2 (ప్రజా జ్యోతి)** మోమిన్ పెట్ మండల పరిధిలోని ఎన్కతల గ్రామంలో మాదిగోని గుట్ట ప్రాచీన మైన గుడి చరిత్ర పరిసర ప్రాంత ప్రజలు కార్యకర్తలు హిందూ బంధువులు బజరంగ్దళ్ రాష్ట్ర అధ్యక్షులు శివరాంతో కలసి వచ్చి గుడి చరిత్ర వివరంగా వారికి జరిగిన అన్యాయాలను వివరించారు. సమాజానికి న్యాయం చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మాదిగోనీ గుట్టలో రుద్ర మైసమ్మతల్లీ చాలా పవిత్రమైన దేవస్థానం కూల్చడం కుట్ర చేస్తే ఇక ఉద్యమమే అని అన్నారు. అభివృద్ధి పేరుతో మైసమ్మ ఆలయాన్ని కూల్చివేస్తామనడం సరైనది కాదని టీజీఐఐసీ అధికారులు కూల్చివేతకు గురి చేస్తే బజరంగదళ్ ఎట్టి పరిస్థితుల్లోనైనా పోరడడానికి సిద్ధంగా ఉన్నాం అని హెచ్చరించారు. 198 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో అనాదిగా మైసమ్మ గుడి ఉందన్నారు. ఇక్కడ కొలువైన మైసమ్మ తల్లిని తరాలుగా కొలుస్తున్నట్లు తెలిపారు. ఇక్కడి భూమిని రైతులకు కేటాయించడంతో దశాబ్దాలుగా గ్రామ రైతులు సాగు చేసుకుంటున్నట్లు తెలిపారు. ఇటీవల పారిశ్రామిక అభివృద్ధి కోసం ఈ భూమిని ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వంనికి సేకరించి టీజీఐఐసీకి అప్పగించిందన్నారు. కాగా పరిశ్రమల అభివృద్ధి కోసం పనులు చేపట్టారన్నారు. ఇందులో భాగంగా మైసమ్మ గుడిని తొలగించేందుకు ఐఐసి అధికారులు సిద్ధమయ్యారని అన్నారు. తరాలుగా తాము కొలుస్తున్న అమ్మవారి గుడిని తొలగించడం సరైనది కాదని ఐఐసీ అధికారులకు పనులు నిలిపివేయవలసిందిగా డిమాండ్ చేశారు. అదేవిధంగా గుడికి కేటాయించిన 11 ఎకరాల భూమిని భూమి పోయిన రైతులకు ప్రతి ఇంట్లో ఒక జాబు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు కొప్పుల రాజశేఖర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జి శివరాజ్ ప్రధాన కార్యదర్శి మాధవి కార్యదర్శి లక్ష్మయ్య సోషల్ మీడియా ఇన్చార్జి రాఘవేందర్ మీడియా ఇన్చార్జి మోహన్ రెడ్డి విజయలక్ష్మి పట్టణ ప్రధాన కార్యదర్శి డి శ్రీనివాస్ సీనియర్ నాయకులు సుధాకర్ ఆచారి కొండల్ రెడ్డి శ్రీనివాస్ శ్రీకాంత్ ఎన్కతల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.